క్లుప్తంగా

ఎంపీపీ దాతృత్వం



సర్దార్‌కు నగదును అందజేస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపిపి నాగశ్రీలక్ష్మి

సంబేపల్లె : మండల పరిషత్ అధ్యక్షురాలు ఆవుల నాగశ్రీలక్ష్మి దాతృత్వం చాటుకున్నారు. మండలంలోని దేవపట్ల గ్రామానికి చెందిన షేక్ సర్దార్ అనే వృద్ధుడు అందరూ ఉండి నిస్సాయ స్థితిలో ఉన్నట్లు గ్రామ సచివాలయ సిబ్బంది ఎంపీపీ నాగశ్రీలక్ష్మి దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఆమె ఆ పెద్దాయన్ను పింఛన్‌కు వచ్చేందుకు అర్హత ఉందాలేదా అని ఆరాతీశారు. పింఛన్ వచ్చేంత వరకు ప్రతి నెల రూ.2500 నగదును అందజేస్తానని హామీ ఇచ్చి మొదటిగా రూ.2500 నగదును ఆవుల విష్ణువర్ధన్ చేతుల మీదుగా వృద్ధుడికి అందజేశారు.

వీఆర్‌ఓ కుటుంబాన్ని ఆదుకుంటాం

పెనగలూరు : అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందిన వీఆర్‌ఓ విశ్వనాథరెడ్డి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డిలు అన్నారు. బుధవారం ఈటమాపురంలో వీఆర్‌ఓ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి భరోసా ఇచ్చారు. వీఆర్‌ఓ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే ప్రభుత్వం నుంచి రావాల్సిన ప్రోత్సాహకాలు అందేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో బత్తిన గుండాల్ రెడ్డి, తిరుపాల్ రెడ్డి, చిన్న గుండాల్ రెడ్డి, అమరనాథరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, వైఎస్సార్ సిపి నాయకులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

చిట్వేలి : చిట్వేలి హెల్ప్‌లైన్ సొసైటీ ఆధ్వర్యంలో పి.సురేంద్రనాథరెడ్డి మనుమరాలు నాగరితిక చార్వీ రెడ్డి 5వ పుట్టినరోజును పురస్కరించుకొని బుధవారం వైఎస్సార్ ఎస్టీ కాలనీ పాఠశాల విద్యార్థులకు విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. దాత సురేంద్రనాథ్ రెడ్డి, కుటుంబ సభ్యులు సురేఖ, సుప్రియ, సాయి, సీహెచ్‌సీ కార్యదర్శి ఇంతియాజ్ అహ్మద్, ఎంఆర్‌పి ఇన్‌చార్జ్ సురేంద్రనాథ్ రెడ్డి, వరుణ్ రాజు పాల్గొన్నారు.


గ్రామాల అభివృద్ధికి సహకారం



జెడ్పీచైర్మన్ ఆకేపాటిని సన్మానిస్తున్న నాయకులు

వీరబల్లి (రాయచోటి టౌన్) : గ్రామాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన ఎస్టేట్‌లో వీరబల్లె మండలం తాటికుంటపల్లె గ్రామ సర్పంచ్ గోపినాథరెడ్డి, ఈశ్వరయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీరాముల రెడ్డి, సుబ్బరామరాజు, రవికుమార్ రెడ్డిలు కలసి మండలంలోని పలు సమస్యలపై చర్చించారు. గ్రామాలలో అవసరమైన చోట మాత్రమే సీసీ రోడ్లు వేయాలని చెప్పారు. వీరబల్లె మండలంలోని గ్రామాలలో రూ. 30 లక్షలు రోడ్ల నిర్మాణాల కోసం మంజూరు చేస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం ఆకేపాటిని నాయకులు సన్మానించారు.

సన్మానం



శ్రీనివాసులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పుల్లంపేట : జాగువారిపల్లిలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శ్రీనివాసులు రాజంపేట మండలం ఎన్టీఆర్ కాలనీకి బదిలీ అయ్యారు. దీంతో పాఠశాల ఉపాధ్యాయులు, ఎంఈఓ చక్రధర్, నాగ తిరుమలరావు, అంగన్‌వాడీ టీచర్లు బదిలీపై వెళ్తున్న శ్రీనివాసులను శాలువాతో సత్కరించారు. ఉపాధ్యాయులు సాంబశివరావు, మహేష్, శ్రీనివాసులు, బాలరాజు, రామ్మోహన్, ఎంఐఎస్ శివ, కంప్యూటర్ ఆపరేటర్ కాశీం, సీఆర్‌పీ మణెమ్మ, తల్లిదండ్రులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

భగవద్గీతను అనుసరించాలి

రాయచోటి టౌన్ : భగవద్గీతను అనుసరిస్తే చింతలుండవని శ్రేయానంద సరస్వతి అమ్మవారు అన్నారు. బుధవారం రాత్రి రాయచోటి కొత్తపేటలోని రామాలయంలో గీత జ్ఞాన యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమలో భగవద్గీత బోధన చేశారు. మానవుడు పాత దుస్తువులను వదిలి కొత్త దుస్తువులను ధరించినట్లుగానే ఆత్మ కూడా పాత శరీరాన్ని వదిలిపెట్టి కొత్త శరీరాన్ని స్వీకరిస్తోందని చెప్పారు. అనంతరం చిన్నపిల్లల డాక్టర్ బయారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలన్నారు. ఆధ్యాత్మిక చింతన ద్వారా ప్రతి ఒక్కరూ ముక్తిమార్గం లభిస్తుదన్నారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఎస్‌డీహెచ్‌ఆర్ హరినాథరెడ్డి, సాయి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మధుసూదన్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, కొండారెడ్డి, చిన్మయి గీతా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్క అర్హుడికి సంక్షేమమే ధ్యేయం



రాజంపేట : పత్రాలు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్మన్ ఆకేపాటి, ఎమ్మెల్యే మేడా



పుల్లంపేట : మాట్లాడుతున్న ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

రాజంపేట రూరల్ : ప్రజల ఆకాంక్షలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తూ సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నారని జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి కొనియాడారు. మండల పరిధిలోని మిట్టమీదపల్లి పంచాయతీ సచివాలయంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. పాల్గొన్న జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యేలకు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్నారు. పేదలకు అండగా ఉంటూ వారి అభివృద్ధికి సీఎం జగన్ అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. జిల్లా స్పెషల్ ఆఫీసర్ వి.సాంబశివరావు, తహసీల్దార్ ముద్దా సుబ్రమణ్యంరెడ్డి, ఎంపీడీఓ ఎస్.ఫణిరాజకుమారి, ఏఓ ఎం.బాలమునిస్వామి , వైఎస్సార్‌సీపీ నాయకులు బొల్లినేని రామ్మోహన్‌నాయుడు, వెలగచెర్ల గంగిరెడ్డి, దండు గోపీ, దాసరి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా గుండ్లూరు పంచాయతీ సచివాలయంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడా పాల్గొని లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఏబీ మహేశ్వరరెడ్డి, ఏబీ సుదర్శన్‌రెడ్డి, జి.కల్యాణ్‌కుమార్‌రెడ్డి, సుబ్బారెడ్డి, మారయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం గుండ్లూరు అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఎమ్మెల్యే మేడా అన్నప్రాసన చేశారు. గర్భిణులకు శ్రీమంతం నిర్వహించి పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, జాకెట్ అందజేసి ఆశీర్వదించారు.

సంక్షేమం అందించడమే జగనన్న లక్ష్యం

పుల్లంపేట : అర్హులైన వారికి సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందించడమే లక్ష్యంగా జగనన్న పాలన సాగుతోందని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం మధ్యాహ్నం మండల పరిధిలోని అప్పారాజుపేట గ్రామ సచివాలయం పరిధిలో జరిగిన జగనన్న సురక్షలో కొరముట్ల హాజరై మాట్లాడారు. జగనన్న అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అర్హతే ప్రామాణికంగా కుల,మత, పార్టీలకతీతంగా అర్హులై, సాంకేతిక పరమైన అంశాలలో అనర్హులుగా ఉన్న వారిని చిట్టచివరి స్థాయి వరకు గుర్తించి పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అందించి, మెరుగైన పాలన జగనన్న ప్రభుత్వంలో జరుగుతుందన్నారు. అనంతరం దరఖాస్తు చేసుకున్న వారికి ధృవీకరణ పత్రాలు అందజేశారు. అప్పారాజుపేట గ్రామ పంచాయతీకి సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రూ. 20 లక్షలు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, మండల కన్వీనర్ ముస్తాక్, ఎస్సీ ఫైనాన్స్ డైరెక్టర్ మడగలం శ్రీనివాసులు, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, మల్లికార్జున రెడ్డి, తహసీల్దార్ నరసింహారావు, ఎంపీడీఓ రఘురాం, వైఎస్సార్‌సీపీ నాయకులు కుమార్ రెడ్డి, సయ్యద్ రిజ్వాన్, బికె మణి తదితరులు పాల్గొన్నారు.

సిద్దవటంలో..

సిద్దవటం : జగనన్న సురక్ష అనే కార్యక్రమం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి వరంలాంటిదని ఎంపీడీఓ జవహర్‌బాబు, తహసీల్దారు లక్ష్మిదేవి అన్నారు. మండలంలోని బొగ్గిడివారిపల్లె గ్రామ సచివాలయం వద్ద బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు మంజూరైన సర్టిఫికెట్లను అందజేశారు. వ్యవసాయాధికారి కె.రమేష్‌రెడ్డి, జెడ్పీటీసీ ఉపాసి శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాసులరెడ్డి, ఎంపీటీసీ జి.చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ ఈశ్వర్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఎల్లారెడ్డి, వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంబేపల్లెలో..

సంబేపల్లె : ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 'జగనన్న సురక్ష' కార్యక్రమం పేదవారికి రక్షణగా నిలుస్తుందని అన్నమయ్య జిల్లా డ్వామా పీడీ మద్దిలేటి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని దేవపట్ల, నాగిరెడ్డిగారిపల్లె సచివాలయ సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి హాజరయ్యారు. అనంతరం ఆర్‌డీఓ రంగస్వామి విష్ణువర్ధన్‌రెడ్డిలతో కలిసి అర్హులైన లబ్ధిదారులకు ధృవపత్రాలను అందజేశారు. ఎంపీపీ ఆవుల నాగశ్రీలక్ష్మి, వైఎస్‌ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిదంబరంరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఉదయకుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, జేసిఎస్ మండల కన్వీనర్ వడ్డి వెంకటరమణారెడ్డి, తహసీల్దార్ మహేశ్వరీబాయ్, ఎంపీడీఓ నరసింహులు ృపాల్గొన్నారు.

జగనన్న సురక్షతో పేదలకు ప్రయోజనం

ఓబులవారిపల్లె : జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పథకాలు అందని పేదలకు ఎంతో మేలు జరుగుతుందని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం చిన్నఓరంపాడు సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. పాల్గొన్న కొరముట్ల మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 రకాల సేవలను అందించడం జరుగుతుందని, గ్రామీణ ప్రాంతాలలో ఇంకా సంక్షేమ పథకాలు అందక ఇబ్బందులు పడుతున్న వారికి వాలంటీర్లు సర్వే నిర్వహించి వారి గ్రామంలోనే 11 రకాల సర్టిఫికెట్లను అందించడం జరుగుతుందన్నారు. అనంతరం ఏపీ టీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో సుకుమార్ రెడ్డి, సాయికిషోర్ రెడ్డి, ప్రత్యేక అధికారి నాగభూషణం, తహసీల్దార్ పుల్లారెడ్డి, ఎంపీడీఓ విజయారావు, మాజీ సర్పంచ్ ముక్కా రమేష్‌కుమార్ రెడ్డి, ఎంపీటీసీ దుర్గా ప్రసాద్, వైఎస్సార్ సిపి నాయకులు రమేష్ నాయుడు, గంగిరెడ్డి, పిచ్చన్న పాల్గొన్నారు.

పేదవాడి సంక్షేమమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం

రైల్వేకోడూరు : పేదవాడి సంక్షేమమే జగనన్న ప్రభుత్వలక్ష్యం అని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు. బుధవారం మండలంలోని రెడ్డివారిపల్లె, కోడూరు పట్టణంలోని సచివాలయం-5 పరిదిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తు చేసుకున్న వారికి ధృవీకరణ పత్రాలను అందజేశారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

నందలూరు(రాజంపేట) : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. నందలూరు మండల కేంద్రంలోని సచివాలయం దగ్గర ఉన్న షాదీ ఖానాలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి హాజరై మాట్లాడారు. మన ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం నూటికి నూరు శాతం సంక్షేమ పథకాలు అందాలంటే 11రకాల సర్టిఫికెట్లు పార్టీలు, విభేదాలు లేకుండా అర్హత ఉన్న వారందరికి ఉచితంగా అందించి తద్వారా సంబంధిత సంక్షేమ పథకాలకు అర్హత పొందే విధంగా జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా మంజూరైన పత్రాలను ఆయా లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. సర్పంచ్ మోడపోతుల సుభాషిణి, ఉప సర్పంచ్ ఇబ్బు, మండల జేసీఎస్ కన్వీనర్ కలీం, జిల్లా వక్ఫుబోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, ఎంపీటీసీ సుభాన్, సోమిరెడ్డి ప్రభాకర్, నాగిరెడ్డిపల్లె సర్పంచ్ జంబు సూర్యనారాయణ, పెనుబాల నాగ సుబ్బయ్య, వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు అరిగెల నాని, ఆర్ముగం విశ్వనాథ్, మన్సూర్ ఆలీఖాన్, ఎంపీడీఓ , తహసీల్దారు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అధికారి మండలాభివృద్ధికి పాటుపడాలి



డ్రిప్ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల

రైల్వేకోడూరు : మండలంలోని ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధికి పాటుపడాలని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంపైన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన కొరముట్ల మాట్లాడుతూ రాబోయే శీతాకాల సమావేశంలో గ్రామాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు వివరించారు. జగనన్న కాలనీలో పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి జరిగే ఈ సమావేశానికి అధికారులు గైర్హాజరు కావడం తగదన్నారు. సమావేశానికి రాని అధికారులకు నోటీసులు జారీ చేయాలని ఎంపీడీఓకు సూచించారు. పలు శాఖల అధికారులు వారి పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. నియోజకవర్గంలో లో ఓల్టేజ్ ఉన్న ప్రాంతాలను గుర్తించి మొత్తం 9 సబ్‌స్టేషన్‌లను మంజూరు చేశామన్నారు. రెడ్డివారిపల్లెలో సబ్‌స్టేషన్‌కు వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి స్థలం ఉచితంగా ఇచ్చారన్నారు. రోడ్లు, డ్రైనేజీలు ఇప్పటికే ఏర్పాటు చేశామన్నారు.

రైతులకు డ్రిప్ పరికరాల పంపిణీ

నియోజకవర్గంలోని రైతులకు బుధవారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు చేతులమీదుగా డ్రిప్ పరికరాలు పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి సాగు పథకం ద్వారా నియోజకవర్గం వ్యాప్తంగా 109 మంది రైతులకు 115 ఎకరాల సాగుకు డ్రిప్ పరికరాలు పంపిణీ చేసినట్టు తెలిపారు. ఉద్యాన పంటలను సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం పెద్దఎత్తున డ్రిప్ పరికరాలను సబ్సిడీపై అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీ పీడీ నరసింహారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, ఎంపీపీ భవాని, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ సుబ్బరామరాజు, జిల్లా కోఆప్షన్ సభ్యులు వైఎస్ అన్వర్‌బాషా, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, జెడ్పీటీసీ రత్నమ్మ, సర్పంచ్ శివయ్య, ఉప సర్పంచ్ తోట సాయి, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

డ్రిప్ పరికరాలతో వ్యవసాయం సులభతరం

రాజంపేట రూరల్ : డ్రిప్ పరికరాలతో వ్యవసాయం చేయడం రైతులకు సులభతరమని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డిలు తెలియజేశారు. మండల పరిధిలోని మిట్టమీదపల్లి గ్రామంలో బుధవారం ఉద్యానశాఖ ఏపీ సూక్ష్మనీటి సాగు పథకం ద్వారా 90శాతం రాయితీతో నియోజకర్గ స్థాయిలో మంజూరైన డ్రిప్ పరికరాల యూనిట్ల వాహనాలను జిల్లా సూక్ష్మనీటి సాగు అధికారి ఎం .వెంకటేశ్వరరెడ్డితో కలిసి ఎమ్మెల్యే మేడా, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటి చేసేందుకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి డ్రిప్ పరికరాలను 90శాతం రాయితీతో అందుబాటులోకి తెచ్చారని గుర్తు చేశారు. కార్యక్రమంలో డీఎంఐఓ పీడీ, హార్టికల్చర్ అధికారి జి.సురేష్‌బాబు, ఎంఐడీసీ బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఐఈ కే గురుప్రసాద్, ఎంఐఏఓ ఎం.గురుసాయిప్రసాద్, షేక్ నజీర్, ఏపీఎంఐపీ సిబ్బంది, ఆర్‌బీకేల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

'కడప డీఈఓకు క్షమాపణ చెప్పాలి'

రామాపురం : కడప జిల్లా విద్యాశాఖ అధికారిపై నిందలు మోపుతూ బీరం శ్రీధర్‌రెడ్డి విద్యాసంస్థ అధినేత బీరం సుబ్బారెడ్డి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడం సరైంది కాదని మండల ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ బీరం పాఠశాలలో దుర్ఘటన జరిగిన రోజు జిల్లాలోని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఈ విషయంపై ఆరాతీసి సదురు విద్యాసంస్థపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారన్నారు. ఎంతో నిబద్ధతతో సేవలందిస్తున్న డీఈఓపై బురదజల్లడం సబబుకాదని తెలిపారు. ఆరోపణలు రుజువు చేయని పక్షంలో జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు శివశంకర్‌రెడ్డి, కుమారస్వామి, పీఎండీ రఫీ, చంద్రశేఖర్‌రెడ్డి, రామచంద్ర, రమేష్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, గంగాధర్, సుబ్బారెడ్డి, రవిప్రతాప్‌లు పాల్గొన్నారు.

ఏపీఎండీసీ ఆరోగ్య కేంద్రం పరిశీలన

ఓబులవారిపల్లె : ఏపీఎండీసీ ఆరోగ్య కేంద్రం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని సీపీఓ సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఏపీఎండీసీ ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగంపేట నిర్వాసిత కుటుంబాలకు, ఏపీఎండీసీ ఉద్యోగులకు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు ఏపీఎండీసీ ఆరోగ్య కేంద్రం ద్వారా ఉచితంగా వైద్య సేవలను అందిస్తున్నామన్నారు. అలానే పలు రకాల రక్త పరీక్షలు, ఈసీజీ, ఎక్స్ రేలను ఉచితంగా చేసి మందులను ఇస్తున్నట్టు తెలియజేశారు. ప్రతిరోజూ దాదాపు 70 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రతినెల స్పెషలిస్టు వైద్యులచే మెడికల్ క్యాంపు చేపడుతున్నామని పేర్కొన్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్, రికార్డులను వారు పరిశీలించి వైద్యులతో చర్చించారు.

ఆలయానికి దారి ఏర్పాటు

రాయచోటి టౌన్ : రాయచోటి రూరల్ పరిధిలోని యండపల్లె గ్రామం భైరవుడి ఆలయానికి స్థానికుల సహకారంతో సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం సీసీ రోడ్డుకు ఇరువైపులా గోడలకు రాళ్లలతో కట్ట నిర్మిస్తున్నారు. త్వరలో రోడ్డు నిర్మించడంతోపాటు గోడకు ఇరువైపులా గోడలు నిర్మించి భక్తులకు నడక, వాహనదారులకు ఉపయోగంలోకి తీసుకొస్తామని ఆలయ పాలక మండలి సభ్యులు ధర్మారెడ్డి తెలిపారు.

వరదరాజస్వామి ఆలయానికి పూర్వ వైభవం



రోడ్డు పనులు చేస్తున్న దృశ్యం

చిట్వేలి : మట్లి రాజులు చిట్వేలిలో నిర్మించిన ఆలయాలకు పూర్వవైభవం సంతరించనుంది. ఈ మేరకు బుధవారం పాత చిట్వేలిలోని వరదరాజుల స్వామి ఆలయంలో జీర్ణోద్ధారణ పనులు మొదలయ్యాయి. శిథిలమైపోతున్న ఆలయాన్ని స్థానిక యువత పునర్మించడానికి నడుం కట్టారు. గ్రామస్తులు, స్థానిక ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి, రాజుగుంట సర్పంచ్ గుత్తి నరసింహారెడ్డి ఆర్థిక సహాయంతో స్లాబ్ పనులు మొదలుపెట్టారు. దాతలు స్పందించి ఆలయ నిర్మాణానికి ఆర్థికసాయం చేయాలని వారు కోరుతున్నారు.

సేవకు సలాం



ఆపదలో అండగా..



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో వృద్ధుడికి నగదును అందిస్తున్న వలంటీర్ (ఫైల్)

ఈ చిత్రంలో పింఛన్ అందిస్తున్న వ్యక్తి పేరు ఎం. చైతన్య. సంబేపల్లె మండలం దేవపట్ల గ్రామం కట్టుగుత్తపల్లె వలంటీర్‌గా సేవలందిస్తున్నాడు. మూడు స్నరేళ్లుగా వలంటీర్‌గా సేవలందిస్తు న్నాడు. కరోనా విజృంభించిన సమయంలోనూ తన పరిధిలోని 50 కుటుంబాలకు ప్రభుత్వం సంక్షేమాన్ని అందిస్తూ ఆయా కుటుంబాలకు అన్ని విషయాల్లో చేయూతగా ఉన్నాడు. కాగా కోవిడ్ ఆరోగ్యం బాగాలేక తిరుపతిలోని ఓ ఆసుపత్రిలో తన పింఛన్‌దారుడికి పింఛన్ అందజేసి పలువురి ప్రశంసలు అందుకున్నాడు. – సంబేపల్లె



ఆదుకున్నాడు..

ఉన్నఫలంగా నాకు ఆరోగ్యం బాగులేకుండా పోయింది. తిరుపతి ఆసుపత్రిలో చేరాను. డబ్బులు లేక ఆర్థికంగా ఇబ్బంది పడ్డాను. మా వలంటీర్ ఎం.చైతన్య మా తలుపు తట్టి పింఛన్ నగదును అందజేశాడు. ఎందుకని ప్రశ్నిస్తే జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నగదును అందజేసిందని తెలిపాడు. ఆ సమయంలో వలంటీర్ చేసిన సేవలను మరువలేం.

– వేంపల్లె సుబాన్, దేవపట్ల గ్రామం, సంబేపల్లె మండలం

సేవ చేస్తున్నందుకు ఆనందంగా ఉంది



ఈ ఫొటోలో కనిపిస్తున్న వ్యక్తి పేరు ఇనుకోలు నారాయణ. చిట్వేలి మండలం చింతలచెలిక గ్రామంలో వలంటీర్ సేవలందిస్తున్నాడు. కోవిడ్ సమయంలో తన గ్రామంలో విశేష సేవలందించాడు. కరోనాపై అవగాహన కల్పించడం, పారిశుధ్యంలో భాగంగా బ్లీచింగ్ చల్లడం, ఫీవర్ సర్వేతోపాటు కరోనా రోగులకు చికిత్స అందించే విషయాల్లో అటు తన పరిధిలో కుటుంబాలకు ఇటు వైద్య సిబ్బంది చేదోడు వాదోడుగా నిలిచాడు.

– చిట్వేలి

వలంటీర్ వ్యవస్థతో చేరువైన పథకాలు



అందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన వలంటీర్ వ్యవస్థ వల్ల తమకు ఎంతో మేలు జరిగిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితులలో సహాయం చేసేందుకు అందరూ భయపడుతున్న నేపథ్యంలో వలంటీర్లు ముందుండి గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం, అవగాహన కల్పించడం, తక్షణం వైద్య సహాయం అందించారు. ఇలాంట వ్యవస్థను తీసుకొచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

– పి.ఆదిలక్ష్మమ్మ, చింతచెలిక ఏడబ్బ్యా,చిట్వేలి

ప్రతి గడపనా జననీరాజనాలు



ప్రజలకు పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి అర్బన్ : అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్రంలో జగనన్న పాలన సాగుతోందని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీలోని 20వ సచివాలయం పరిధిలో బుధవారం శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో హరినాథ వీధి, కంసల వీధి, త్యాగరాజ వీధి, పాత పోస్టాఫీసు వీధి, దిబ్బలబడి, గాలివీడు రోడ్డులలో గడప గడపకు కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాల రూపకర్త, వాటి అమలులో రారాజు జగనన్న అన్నారు. గడప గడపకు సంక్షేమ పథకాలను అందివ్వాలన్నదే సీఎం జగన్ ఆశయమన్నారు.

ప్రజలతో మమేకమైన శ్రీకాంత్‌రెడ్డి

కార్యక్రమంలో భాగంగా శ్రీకాంత్‌రెడ్డి వీధులలో తిరుగుతూ ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ.. సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారం దిశగా ముందుకు సాగారు. ప్రజల కోరిక మేరకు పలు వీధులలో రోడ్డుకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి ప్రత్యామ్నాయ చర్యలను చేపట్టాలన్నారు. గాలివీడు మార్గంలోని పలు ఆసుపత్రులలోకి శ్రీకాంత్‌రెడ్డి స్వయంగా వెళ్లి వైద్యులతో సంప్రదించారు. వీలైనంత వరకు పేదలకు తక్కువ ఖర్చుతో వైద్యం అందించాలని కోరారు. రాయచోటి జిల్లా కేంద్రం కావడంతో వ్యాపారం అభివృద్ధి చెందుతోందంటూ దుకాణాదారులు, వ్యాపారులు శ్రీకాంత్‌రెడ్డి ఎదుట హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాత రాయచోటికి చెందిన ముదిరినేము ఎల్లయ్య అనే దివ్యాంగుడికి ఎమ్మెల్యే మూడు చక్రాల ట్రై సైకిల్‌ను అందజేశారు.

నాయీ బ్రహ్మణుల సంక్షేమం కోసం కృషి

నాయీ బ్రహ్మణుల సంక్షేమం కోసం జగనన్న ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని త్యాగరాజ వీధికి చెందిన నాయీ బ్రహ్మణులు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఎదుట ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చేదోడు పథకం కింద షాపులున్న నాయీ బ్రహ్మణులకు రూ. 10వేలు ఆర్థిక సహాయం అందుతోందంటూ హర్షం వ్యక్తం చేశారు. గడప గడపలో భాగంగా శ్రీకాంత్‌రెడ్డి వీధులలో తిరుగుతూ మీకు ఏయే పథకాలు ఇందుతున్నాయి ? జగనన్న ఇస్తున్న పథకాలు బాగున్నాయా ? అంటూ ఆరా తీశారు. తమ ఇళ్లకే పథకాల లబ్ధి చేకూరుతోందంటూ పలువురు శ్రీకాంత్‌రెడ్డికి తెలియజేశారు. ఇలాంటి పథకాలు గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయలేదని, పథకాలు కొనసాగాలంటే మళ్లీ మళ్లీ జగనన్న ప్రభుత్వమే రావాలని కోరుకుంటున్నామంటూ ప్రజలు శ్రీకాంత్ రెడ్డి ఎదుట ఆకాంక్షించారు. అనంతరం పార్కుల నిర్మాణాలపై మున్సిపల్ కమిషనర్‌తో కలిసి పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా, వైస్ చైర్మన్ ఫయాజుర్ రహిమాన్, కమిషనర్ గంగాప్రసాద్, మార్కెట్‌కమిటీ అధ్యక్షుడు వండాడి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ మాధవీలత, వైఎస్‌ఆర్‌సీపీ నేతలు పల్లా రమేష్, పోలు సుబ్బారెడ్డి, వైద్యులు బయారెడ్డి, సంఘసేవకుడు తులసిరెడ్డి, బేపారి మహమ్మద్‌ఖాన్, కొలిమి చాన్‌బాషా, ఫయాజ్, షబ్బీర్, ఈశ్వర్, శ్యామ్, జానం రవీంద్ర, మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మలాల దినోత్సవం

రాజంపేట : ఏఐటీఎస్‌లో బుధవారం అంతర్జాతీయ మలాల దినోత్సవాన్ని టచ్‌స్టోన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులకు బాలికల విద్య - సమసమాజస్థాపన అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సఫ్రాన్, ప్రసన్న, హారికలు విజేతలుకు నిలిచారు. ఏఐటీఎస్ వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలాల బాలికల విద్యకోసం ఎంతగానో కృషి చేశారన్నారు. ప్రిన్సిపాల్ నారాయణ మాట్లాడుతూ బాలురతోపాటు బాలికలు సమానంగా విద్య, క్రీడారంగాలలో రాణిస్తున్నారన్నారు. హెచ్ఎండీఎస్ హెచ్ఓడీ డా.బాలనాగేంద్రప్రసాద్, టచ్‌స్టోన్ కో-ఆర్డినేటర్ పి.విజయకుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఏ మహాసభలను జయప్రదం చేయండి

రాయచోటి అర్బన్ : ఆగస్టు నెలలో పశ్చిమబెంగాల్ రాష్ట్రం కలకత్తా నగరంలో నిర్వహించనున్న ఏఐఎస్ఏ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లవకుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం డీఈఓ కార్యాలయంలో ఆయన డీఈఓ రామపురుషోత్తం చేతుల మీదుగా మహాసభల పోస్టర్లను విడుదల చేయించారు. ఈ సందర్భంగా లవకుమార్ మాట్లాడుతూ ఆగస్టు 9, 10, 11తేదీలలో కలకత్తాలో జరుగనున్న 10వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలంటూ కోరారు. కార్యక్రమంలో భారతీయ విద్యాభవన్ పాఠశాల కరస్పాండెంట్ జనార్దన్, డీఈఓ కార్యాలయం సిబ్బంది నాగేంద్రరెడ్డి, ఏఐఎస్ఏ రాయచోటి నేతలు సాయిప్రసాద్, చరణ్, వెంకటేష్‌లు పాల్గొన్నారు.